**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 27 అక్టోబర్, 2022.**

## అక్రమ అరెస్టులకు ఖండన

నెల్లూరు ఎపి జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రయివేటీకణకు వ్యతిరేకంగా ప్రశాంతంగా ఆందోళన చేస్తున్నవారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇళ్లకు వెళ్ళి ముందస్తు అరెస్టులు చేయడం, నిర్బంధాన్ని ప్రయోగించడం అప్రజాస్వామికం. దీన్ని ప్రజాతంత్రవాదులు నిరసించాలని కోరుతున్నది. అరెస్టు చేసినవారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం నేలటూరు ఏ.పి.జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా గత 9 నెలలుగా కార్మికులు, సంఘాలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేస్తున్నాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను ప్రారంభించి, మొత్తం ప్లాంటును ప్రయివేటుపరం చేయాలని నిర్ణయిస్తున్నారు. దీనికి నిరసనగా ఆందోళన చేస్తున్న కార్యకర్తలను, నాయకులను అరెస్టు చేయడాన్ని గర్హిస్తున్నది. ముఖ్యమంత్రి రాకకు ముందే నాయకుల ఇళ్లకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటి అయిపోయింది. నిరసన తెలియజేసే కనీస ప్రాథమిక హక్కును కూడా కాలరాయడం దుర్మార్గం.

ఆందోళన చేస్తున్న ఏ.పి.జెన్‌కో పరిరక్షణ కమిటీ కన్వీనర్ యం.మోహన్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామాంకయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సిఎస్ సాగర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, కార్యదర్శి గోగుల శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వి. రామరాజులను, ఎఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి.ఏనాదయ్య, సిపిఐ(ఎం) నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఐ(ఎం) నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తుల కృష్ణయ్య, మరికొంతమంది కార్యకర్తలను అరెస్టు చేశారు. అరెస్టులకు నిరసనగా ధర్నా చేసినవారిని కూడా అరెస్టు చేశారు.

అరెస్టు చేసినవారినందరినీ బేషరతుగా విడుదల చేయాలని ఏ.పి.జెన్‌కో శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రంను ప్రయివేటీకరణ ప్రయత్నాలు విరమించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి